# సంగీతాభిమాని కిడాంబిరఘునాథ్

-శంకర్ రావు పోలేపల్లి

రఘునాథ్ గారికి సాహిత్యం మీద ఎంత అభిమానముందో సంగీతం మీద కూడా వారికి అంత అభిమానముంది. కానీ మీకందరికీ తెలుగు జ్యోతి ద్వారా వారి సాహిత్య అభిమానం తెలుసును. వారి సంగీతాభిమానాన్ని గురించి కొంచెంగా తెల్పటానికి ఈ ప్రయత్నం.

మేము 1979లో బోస్టన్ నుంచి న్యూజెర్సీ వచ్చినప్పటి నుంచి రఘునాథ్, ప్రభగార్లతో మాకు పరిచయం. రఘునాథ్ గారు హైస్కూలు చదువులు కడపలో చేశారు. నేను కూడా కడపనుంచి కాబట్టి మా పరిచయం మరీ దృఢపడింది.

1979 నాటికి వీడియోలు ఇంకా రాలేదు. తెలుగు సినిమాలు అసలే అరుదు. రేడియోలో తెలుగు పాటలు వేయటానికి Columbia University India Club వారు మూడు నెలలకు ఒకసారి ఒక గంట వ్యవధి ఇచ్చేవారు. ఈ సంగీత రూపకం సీమంతినిగారు, రఘునాథ్‌గారు ఆధ్వర్యంలో జరిగేవి. సీమంతిని, కొల్లూరి గిరిజ, కల్పకంరావు, అరవపల్లి గోపాల్, రామసుబ్రమణ్యం, నేను, చలికొండ దుర్గాప్రసాద్, ప్రభ, చలికొండ రామకృష్ణ మొదలగు వారి సహాయంతో ఈ ప్రోగ్రాం చేసేవాళ్ళం. ఒక గంట ప్రోగ్రాంకి కనీసం 2 నెలలు రిహార్సల్స్ జరిగేవి. మేము పాడిన లలిత సంగీతంతో పాటు, రఘునాథ్ గారు కొన్ని చిన్నటి తెలుగు సినిమా పాటలు జోడించి రేడియోలో వేసేవారు. నాకింకా బాగా గుర్తు, రఘునాథ్ గారికి - బ్రతుకుతెరువు సినిమాలో "అందమె ఆనందం", మల్లీశ్వరి సినిమాలో "పిలిచిన బిగువటరా" పాటలు అంటే చాలా ఇష్టం.

Telugu Fine Arts Society మొదలు పెట్టిన తర్వాత దాదాపు 20 సంవత్సరాలుగా రఘునాథ్, ప్రభగార్లు త్రిమూర్తి ఉత్సవాలు జరిపిస్తున్నారు. నాకు కూడా కొంత కర్ణాటక సంగీతం మీద ఆసక్తి కాబట్టి, రఘునాథ్ గారు నన్ను కూడా త్రిమూర్తి ఉత్సవాల కమిటీలో కలుపుకున్నారు. సాధారణంగా అందరూ త్యాగరాజ ఉత్సవాలు చేస్తే, రఘునాథ్‌గారు ముగ్గురు వాగ్గేయకారుల (త్యాగరాజస్వామి, దీక్షితులు, శ్యామశాస్త్రి) స్మరణార్థం ఈ ఉత్సవానికి "త్రిమూర్తి సంగీతోత్సవాలు" అని నామకరణం చేశారు. ఈ ఉత్సవాలను రఘునాథ్‌గారు చాలా ఉత్సాహంగా చేసేవారు. ఆడిటోరియం బుక్ చేయటం, ముఖ్యమైన ఆర్టిస్టులను సెలెక్ట్ చేయటం, మ్యూజిక్ టీచర్స్‌ను కాంటాక్ట్‌చేసి పిల్లల లిస్టు తయారు చేయటం, ఇవన్నీ వారే చేసేవారు. ఈ ఉత్సవాలకు 80 శాతం పని వారు చేసేవారు. మిగతా 20 శాతం ఇంకోక 20 మంది కలిపి పని చేసేవారు. ఈ ఉత్సవాలు యధాతదంగా 20 సం.లు జరిగాయి. ఇంత కష్టపడి ఈ ఉత్సవాలు చేశారంటే అది ఆయనకు సంగీతం మీద ఉన్న అభిమానానికి తార్కాణం.

TFAS ఆధ్వర్యంలో వారు ఎన్నో సంగీత కచేరీలు, నాట్య ప్రదర్శనలు ఏర్పాటుచేసేవారు. మండోలిని శ్రీనివాస్, బాలమురళి, ద్వారం మంగతయారు, వెంపటి సత్యం మొదలగువారి programs వారు చాలా ఆసక్తితో ఏర్పాటుచేసారు.

Last 20 years లో TFAS programs కి ఆయన sound system arrange చేసారు. Raghunath name is synonomous with sound system. ఎంతో ఓపికగా స్పీకర్లు, మైక్రోఫోన్‌లు, సిస్టంలు మోసుకొచ్చేవారు. ప్రోగ్రాం అంతా ఓపికగా కూర్చొని కంట్రోల్ చేసేవారు. ప్రోగ్రాం అయిన తర్వాత తీసుకెళ్ళేవారు. Day in day out యిన్ని సంవత్సరాలు చెయ్యడం వారికి ప్రోగ్రాంల మీద ఉన్న కుతూహలం తెల్పుతుంది.

రఘునాథ్‌తో కలిసి పనిచేసిన వారికి తెలిసే ఉంటుంది, ఆయన చాలా disciplined person అన్న విషయం. కాకపోతే సమస్య ఏమిటంటే - he expects same discipline from others. అది maintain చెయ్యాలంటే చాలా కష్టమయ్యేది. ప్రోగ్రాం అరేంజ్ చేయడానికి సమయానికి రాకపోతే దెబ్బలాడేవారు. యివన్నీ ఏమిటంటే - he wants to have a perfect program starting on time.

యిలా చెప్పుకుంటూ పోతే యెన్నో ఉన్నాయి.

I am really proud to be associated with such a person. I learnt a lot from him.

I wish and hope Telugu Fine Arts Society will continue to follow his legacy by supporting publication of Telugu Jyothi and by conducting Thrimurthy Day.